క్లుప్తంగా

మంచిర్యాల పట్టణ సీఐగా రాజు



మంచిర్యాల టౌన్: మంచిర్యాల పట్టణ సీఐగా ముస్క రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. బెల్లంపల్లి టౌన్ సీఐగా పనిచేసిన ఆయన ఇటీవల జరిగిన బదిలీల్లో మంచిర్యాల పట్టణ సీఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నేరాల నియంత్రణకు కృషి చేస్తానన్నారు.

అలరించిన కవి సమ్మేళనం

మంచిర్యాలఅర్బన్: మహాశివరాత్రిని పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాహితీ సంరక్షణ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. ఈ సందర్భంగా వెంకటరమణ పట్వర్ధన్ శతావధానంలో భాగంగా మొదటి రోజు పృచ్ఛకులు ఇచ్చిన సమస్యలకు పద్యములు పూరించారు. కార్యక్రమంలో జెడ్పీసీఈవో నరేందర్ కవులు, రచయితలు శంకరయ్య, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా



దండేపల్లి: నృత్యం చేస్తున్న విద్యార్థులు

దండేపల్లి: మండలంలోని మేదరిపేట బ్రిలియంట్ మోడల్ స్కూల్ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యాంతం ఉల్లాసంగా..ఉత్సాహంగా సాగాయి. విద్యార్థుల నృత్యాలు చూపరులను అలరించాయి. కార్యక్రమంలో ఎంఈవో రవీందర్, ఎస్సై సాంబమూర్తి, పాఠశాల వ్యవస్థాపక చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముగిసిన ఉర్సు



కవ్వాలి నిర్వహిస్తున్న కళాకారులు

చెన్నూర్: పట్టణంలోని పోస్టాఫీస్ ఎదుట గల దర్గా వద్ద రెండు రోజులు నిర్వహించిన సయ్యద్ షా బాబా రహమతుల్లా అలై ఉర్సు ఉత్సవాలు శనివారం తెల్లవారు జామున కవ్వాలితో ముగిశాయి. ఉర్సు విజయవంతం కావడానికి కృషి చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సరోత్తమ్‌రెడ్డి, మున్సిపాల్ పాలకవర్గం, ఉర్సు కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఉర్సు కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కమిటీ అధ్యక్షుడు నవాజోద్దిన్ తెలిపారు.

ప్రారంభమైన మందల మల్లన్న జాతర



పట్నాలు వేస్తున్న పూజారులు

నెన్నెల: మండలంలోని జంగాల్‌పేట, కోణంపేట మధ్యలోని అటవీ ప్రాంతంలో ఉన్న పురాతన గుడి చింతల వద్ద మందల మల్లన్న జాతర శనివారం ప్రారంభమైంది. పూజారి ఏనుగుల శంకర్ ఆధ్వర్యంలో మల్లిఖార్జున, భ్రమరాంబల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఒగ్గు కళాకారులు పట్నాలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. నెన్నెల, వేమనపల్లి, భీమిని, కన్నెపల్లి, కోటపల్లి మండలాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు కోణంపేట, జంగాల్‌పేట సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, సత్యనారాయణ తెలిపారు. ఏటా మహాశివరాత్రిని పురస్కరించుకొని ఈ జాతర ఘనంగా నిర్వహిస్తున్నట్లు పూజారులు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు



లక్సెట్టిపేట: మండలంలోని అంకతిపల్లి, శాంతాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుగుణాకర్, శేఖర్, రజకుమార్, మహేష్, తిరుపతి, సాయి, పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్‌లో చేరినట్లు మండలాధ్యక్షుడు పింగిళి రమేష్ తెలిపారు. పార్టీలో చేరిన వారికి ప్రేం సాగర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



నస్పూర్: సీతారాంపల్లి గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

ఓం నమః శివాయ

అంగరంగవైభవంగా శివపార్వతుల కల్యాణం | ప్రత్యేక పూజలు చేసిన భక్తులు | శివనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు | పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసులు

సాక్షి నెట్వర్క్: జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు కనుల పండవగా నిర్వహించారు. ఆలయాలకు, గోదావరి నదీ తీరాలకు శనివారం జనసందోహంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గోదావరి తీరాలు భక్తజన సంద్రంగా కనిపించాయి. ఊరూరా ఓం నమః శివాయ అంటూ శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి. భక్తులు శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పుష్పార్చనలు చేశారు. నదీతీరాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

- నస్పూర్ గోదావరి నది ఒడ్డున ఎమ్మెల్యే దివాకర్‌రావు దంపతులు పుణ్యస్నానం ఆచరించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్సెట్టిపేట సాంభశివాలయంలో శివపార్వతుల కల్యాణానికి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.
- దండేపల్లి మండలం గూడెం గోదావరి నది తీరంలో భక్తులు స్నానాలు చేసేందుకు అధికారులు అనుమతించలేదు.
- హాజీపూర్ మండలంలోని ముల్కల్ల పుష్కర ఘాట్ వద్ద గోదావరి తీర ప్రాంతం మరీ లోతుగా ఉండటంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా గోదావరికి వెళ్లే రహదారిని మూసివేశారు.
- నస్పూర్ నాగార్జునకాలనీలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, డీజీఎం(సివిల్) శివరావు దంపతులు రుద్రాభిషేకం, పూజలు నిర్వహించారు.



రామకృష్ణాపూర్: నృత్యం చేస్తున్న చిన్నారులు

- చెన్నూర్‌రూరల్ మండలంలోని కత్తెరసాలలో శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.



జన్నారం: గోదావరి స్నానాలకు తరలివచ్చిన భక్తులు



మంచిర్యాలరూరల్(హాజీపూర్): భక్తుల పుణ్యస్నానాలు



దండేపల్లి: భక్తజనసంద్రంగా ద్వారక గోదావరి తీరం



లక్సెట్టిపేట: గోదావరిలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు



లక్సెట్టిపేట: పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే



శ్రీరాంపూర్: పూజల్లో పాల్గొన్న జీఎం సంజీవరెడ్డి



కత్తెరసాలలో పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు



చెన్నూర్ శివాలయంలో అర్చనలు చేస్తున్న భక్తులు



వీరాపూర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో..



రామకృష్ణాపూర్: పూజల్లో పాల్గొన్న భక్తులు



వెలవెలబోతున్న ముల్కల్ల గోదావరి తీరం



జన్నారం: పూజలు చేస్తున్న భక్తులు



వేమనపల్లి: శివసత్తుల పూనకాలు



లక్సెట్టిపేట: శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న పురోహితులు



వేమనపల్లి: ప్రాణహిత నదికి ఎడ్లబండ్లతో వెళ్తున్న భక్తులు



చెన్నూర్ గోదావరి నదిలో భక్తుల పుణ్యస్నానాలు



బెల్లంపల్లి: శివాలయంలో భక్తుల పూజలు

శివ పార్వతుల కల్యాణాలు



రామకృష్ణాపూర్: కల్యాణంలో పాల్గొన్న భక్తులు



చెన్నూర్ శివాలయంలో శివపార్వతుల కల్యాణం



దండేపల్లి: ద్వారక దత్తాత్రేయాలయంలో...



మందమర్రిరూరల్: కల్యాణంలో పాల్గొన్న జీఎం

ఉత్సాహంగా సిక్స్-ఎసైడ్ సర్కిల్ క్రికెట్

రామకృష్ణాపూర్: పట్టణంలోని సింగరేణి ఠాగూర్‌స్టేడియంలో శనివారం రాత్రి సిక్స్-ఎసైడ్ సర్కిల్ క్రికెట్ పోటీలు ఫ్లడ్‌లైట్ల వెలుతురులో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక రామాలయం ప్రాంతానికి చెందిన నూకల మోహన్ స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 30జట్లు పాల్గొన్నాయి. మహాశివరాత్రి సందర్భంగా రాత్రంతా జాగారం ఉండేలా ఆల్‌నైట్ పద్ధతిలో మ్యాచ్‌లు నిర్వహించారు. ఒక జట్టులో ఆరుగురు సభ్యులు ఉండగా, ఐదు ఓవర్ల చొప్పున మ్యాచ్‌ను నిర్వహించారు. పట్టణ ఎస్సై అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, జాడి శ్రీనివాస్ తదితరులు పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.



మ్యాచ్‌లో తలపడుతున్న జట్లు

భక్తులకు బాసటగా...

మంచిర్యాలఅర్బన్: గోదావరినదికి పుణ్యస్నానం ఆచరించటానికి వచ్చిన భక్తుల కోసం కుల, స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేక స్టాళ్లు, క్యూలెన్లు ఏర్పాటు చేసి శనివారం అల్పాహారం, తాగునీటి సరఫరా చేశారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో తాగునీటి పాట్లాలు, మజ్జిగ పంపిణీ చేయగా ఎమ్మెల్యే దివాకర్‌రావు హాజరై ప్రారంభించారు. కొక్కిరాల రఘుపతిరావు చారిట్రబుల్ ట్రస్టు ద్వారా మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.



సంక్షిప్త వార్తలు

పీపీఆర్, లివర్ టానిక్‌లు అందించాలి

దండేపల్లి: గొర్రెలకు, పీపీఆర్ వ్యాక్సిన్లు, లివర్ టానిక్‌లను ప్రభుత్వం సరఫరా చేసి గొర్రెలు వ్యాధుల బారిన పడకుండా చూడాలని, దండేపల్లి గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అల్లంల కుమారస్వామి, గొట్ల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

గొర్రెలపెంపకం దారుల సంఘం ఏర్పాటు

జన్నారం: మండలంలోని తపాలపూర్ గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘ ఎన్నికల అధికారి రవికిశోర్ శనివారం తెలిపారు. అధ్యక్షుడిగా పన్నాల గోపాల్, ఉపాధ్యక్షుడిగా విజయ్, కార్యదర్శిగా గొట్లమల్లేశ్, కోశాధికారిగా జెల్ల భీమయ్య, డైరెక్టర్లుగా రాజయ్య, లక్ష్మీ, లలితను ఎన్నుకున్నట్లు తెలిపారు.

భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద స్వేచ్ఛ జేఏసీ నాయకులు నివాళులర్పించారు. ఆయన జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ మంగ, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రాజేశం, బహుజన ఐక్యవేదిక కన్వీనర్ కనకరాజు, కేవీపీఎస్ నాయకులు రవి, ఉద్యమకారులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



మందమర్రిరూరల్: పట్టణంలోని రెండో జోన్ రైల్వేస్టేషన్ రోడ్డులో గల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శనివారం వీరబ్రహ్మేంద్రస్వామి-గోవిందమాంబల కల్యాణం ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి తరుపున తాండ్ర సతీష్-మమత గోవింద మాంబ తరుపున చంద్రమౌళి-రోజన దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. ఎదుర్కోళ్లు, పల్లకిసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కుషకుమార్, ఆలయ కమిటీ సభ్యులు నర్సింహాచారి వేణు, రాజు, రాజయ్య, మల్లాచారి, బ్రహ్మచారి, కిషోర్‌కుమార్ తదితరులు ఉన్నారు.